హాస్య వ్యంగ్య రస రాజకీయ హేల!

# మహారాజశ్రీ అవతారంగారు



సింహాప్రసాద్

# **కృతజ్ఞతాంజలి**

ఈ నవలను

**22.6.2002** నుండి **19.10.2002** వరకు

సీరియల్‌గా ప్రచురించిన

**ఆంధ్రప్రభ** సచిత్ర వార పత్రిక సంపాదకులకు,

కార్టూనిస్ట్ **శేఖర్**కు

కృతజ్ఞతాభివందనాలు

– రచయిత

# మహారాజశ్రీ అవతారంగారు

## సింహ ప్రసాద్

**శ్రీశ్రీ ప్రచురణలు**

401, మయూరి ఎస్టేట్స్
ఎమ్.ఐ.జి -II - 650
కె.పి.హెచ్.బి. కాలనీ
**హైదరాబాద్-500 072.**
ఫోన్ - 9849061668
040 - 23157608

**Maharasri Avatharamgaru**
By Simha Prasad
e-mail : simhaprasad@ yahoo.com

© **రచయిత**

ముద్రణ :

**ఆగస్ట్ 2012**

ముఖచిత్రం : **శేఖర్**

లోపలి బొమ్మలు : శేఖర్

**ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక నుంచి పునర్ముద్రితం**

వెల : ₹ **100/-**

డి.టి.పి : **విజయ, శ్రీ భువనేశ్వరి**

ప్రింటర్స్ : **అనుస్వర క్రియేషన్స్**
సంజీవరెడ్డి నగర్, హైదరాబాద్.
ఫోన్ : 9000999183, 9848549158

ప్రతులకు :

**అన్ని ప్రధాన పుస్తక కేంద్రాలలో**

మరియు

**శ్రీశ్రీ ప్రచురణలు**

401, మయూరి ఎస్టేట్స్,

టెంపుల్ బస్టాండు దగ్గర, కె.పి.హెచ్.బి. కాలనీ,

**హైదరాబాద్ – 500 072.** సెల్ : 98490 61668

# అంకితం

మా పెద్దమ్మ, పెదనాన్న

**రామాయణం సూర్యకాంతం**

**రామాయణం కృష్ణారావు(తుందుర్రు) గార్ల**

దివ్యస్మృతికి.......

**- గాంధీ**




## 1. సింహాసనం

కొత్తగా మంత్రి పదవి దొరికిన వాడిలా వెలిగిపోతున్నాడు సూరీడు. ఓట్ల జాతరలో పాల్గొని వచ్చిన జనంలా నిద్రపోతోంది ఊరు.

అధికార పార్టీ ఎమ్మెల్యే అవతారంగారు తమ గదిలో ఒంటరిగా ఉన్నారు.

వారిప్పుడు ప్రజాసేవ గురించో నియోజక వర్గపు బాగోగుల గురించో ఆలోచించడం లేదు. మంత్రిపదవి కొట్టెయ్యాలనో, కార్పోరేషన్ ఛైర్మన్‌గిరి చేజిక్కుంచుకోవాలనో కలలు కనడంలేదు. నిలువుటద్దం ముందు నిలబడి మాయలఫకీరులా కళ్లు తిప్పుకుంటూ నవ్వుకుంటున్నాడు.

పూర్వాశ్రమంలో ఆయన గొప్ప స్టేజీ నటులు. పౌరాణిక, జానపద నాటకాల్లో దుష్టపాత్రలు వేసి 'నటదుష్ట', 'మహానట క్రూర' వగైరా బిరుదులిప్పించుకున్న ఘనులు.

ఆయనకి బాగా నచ్చిన పాత్ర, జనం మెప్పు పొందిన పాత్ర 'బాలనగమ్మ' నాటకంలోని మాయలఫకీరు. ఆ పాత్రని తలచుకుంటేనే ఆయన ఒళ్లు పులకరిస్తుంది. హావభావాలన్నీ ఫకీరు ఆవహించినట్లుగా మారిపోతాయి. అంచెలంచెలుగా నవ్వుతూ డైలాగులు వల్లెవేస్తారు. నటిస్తారు. అప్పటిగ్గానీ ఆయన నటనావేశం చల్లారదు.

ఆ పాత్ర తనకోసం సృష్టించబడిందో లేక ఆ పాత్ర కోసం తను పుట్టాడో ఇప్పటికీ తేల్చుకోలేకుండా వున్నారు.

చీరకొంగు బొడ్లో దోపుకుని కొంగు మడతలో దోసెడు శనగలు పోసుకుని ఒక్కోటీ నోట్లో వేసుకుని నముల్తూ వచ్చింది నాంచారమ్మ.

ఆవిడ అవతారం గారి ధర్మపత్ని. ఆయన వేసింది దుష్టపాత్రలే అయినా పాపం ఆయన శిష్టులే. ఆయనకి అధర్మపత్ని లేదు గాక లేదు.

నాంచారమ్మ నోరెప్పుడూ మెషీన్లా ఆడుతూం డాల్సిందే. నిద్రపోతున్న ప్పుడు తప్ప మిగతా సమ యంలో నోరు ఆడటం మానేస్తే గుండె కొట్టుకో వడం మానేస్తుందని ఆవిడ ప్రగాఢ విశ్వాసం.

ఆవిడ ముచ్చట తీర్చ డానిగ్గాను శనగలూ, బఠా ణీలు, మరమరాలు, వేరు శనక్కాయలూ కిలోల లెక్కన కొంటూంటారు.

"పనిలేని మంగలి పిల్లి తలగొరిగేట్ట. అలాగుందయ్యా నీ వరస!" అందా విడ.

ఏమిటీ? అన్నట్లు  కళ్లు పెద్దవి చేసి చూశా రాయన.

"చాల్లేవయ్యా. నీ చూపులకి భయపడిపోడానికి నేను బాలనాగమ్మని కాదు!" నవ్వింది.

"వేషాలంటే నీకింకా వేళాకోళం పోలేదు. అసలు వేషాలెయ్యనివాళ్లు ఎవరూ వుండరే. నాలాంటివాళ్లు స్టేజి మీద నటిస్తే చాలామంది జీవితంలో కూడా నటించేస్తారు"

"అవునవును. రాజకీయాల్లో వేషాలు కూడా వేసేసుకుంటారు!" ముసిముసిగా నవ్విందావిడ.

ఆవిడ మాటల మాటున తేలుకొండె లేదుకదాని కించుత్తు అనుమానంగాను అయోమయంగానూ చూసారు.

ఇంతలో కార్ల శబ్దాలూ పిల్లల గోలా విన్పించాయి.

"పెళ్లిళ్ల సీజను కూడా కాదు. మనూళ్లోకి కార్లు రావడం ఏమిటే"

"ఏదైనా పనిచేసి పెట్టమని నీకాడికెవరైనా వస్తున్నారేమోనయ్యా"

"నువ్వేం దెప్పక్కర్లేదు. నేను ఎమ్మెల్యేని తెలుసా?!"

"అయ్యో ఎందుక్కాదూ! ఊరికి సరైన రోడ్డు వేయించలేదు గాని!"

"మూటలిస్తేగాని  ఆ ముఖ్యమంత్రి మనెంక చూడడయ్యే. లేకపోతే ఊరినేమిటీ ఏకంగా నియోజకవర్గాన్నే భూతల స్వర్గం చేసేద్దును"

“ఉట్టికెగరలేనమ్మా స్వర్గానికెగిరిందట...!” అనింకేదో అనబోతుంటే కార్ల శబ్దాలూ పిల్లల గోలా బాగా దగ్గరగా విన్పించాయి.

ఏదో అనుమానం రాగా గబుక్కున హాల్లోకెళ్ళి చూసింది నాంచారమ్మ.

వీధీ గుమ్మం ముందు మూడు కార్లూ దొడ్డిగుమ్మం ముందింకో మూడు కార్లూ ఆగున్నాయి. వాటిల్లోంచి జనం త్రోసుకుంటూ మరీ దిగటం చూసి గావుకేక పెట్టింది.

“ఏమయ్యోయ్. మనింటి మీద మిడతల దండొచ్చి పడింది!”

“ఏంటే. ఏమయ్యిందనీ ఆ కేకలూ...” అంటూ వచ్చిన అవతారంగారు కూడా ఆ దృశ్యం చూసి మ్రాన్పడిపోయారు.

వీధి గుమ్మంలోంచి కొందరూ దొడ్డి గుమ్మంలోంచి కొందరూ చేతుల్లో పూలదండలు పట్టుకుని పెదాలకి చిరునవ్వులు తగిలించుకుని మరీ వచ్చేస్తున్నారు.

బాలనాగమ్మని చెరబట్టడానికి మాయలఫకీరు సాధువు వేషం వేసుకెళ్లిన సీను గుర్తొచ్చిందాయానకి. వీళ్లు తనని పూలపంజరంలో బంధించబోవటం లేదుకదాని కంగారుపడ్డారు.

“నమస్కారం నమస్కారం” అంటూ సమీపించాయి రెండు గ్రూపులూ.

ఒకరు దండ వేయబోతుంటే రెండోవారు అడ్డుకున్నారు.

నేను ముందు వెయ్యాలంటే నేను ముందని వాదనలోకి దిగారు ఇరుగ్రూపుల నాయకులు. వారికి వత్తాసిస్తూ వెనక చేరారు వారి వారి అనుచరులు.

“వీధి వైపునుంచొచ్చిన వీరుడ్ని. నేను ముందు పూలదండ వేయడం మర్యాద కదా అవతారంగారూ” అన్నారు రెడ్డి.

“ఎటునుంచొచ్చారన్నది పాయింటు కాదు. ముందెవరొచ్చారన్నదే అసలు పాయింటు” మెలితిరగని మీసాన్ని మెలి తిప్పాడు నాయుడు.

“పాయింట్లు కాదు కావల్సింది ఓట్లు. అరచేతిలో అరవైమంది ఎమ్మెల్యేలున్న నాయకుడ్ని నేను”

“గత పన్నెండేళ్లలో రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నాసరే నిరాఘాటంగా మంత్రి పదవినేలిన సీనియర్ మంత్రిని నేను”.

“పార్టీలు మార్చడంలో మీరెంతటి ఘనులో నిన్న మొన్న కళ్లు తెరిచిన పసికందుకి కూడా తెలుసు”

"ఎందుకు తెలీదూ. మీ కుంభకోణాల సంగతి అందరికీ తెలిసిన పాయింటాయె!"

"అబ్బో పాయింట్లు మాట్లాడుతున్నాడు వినండి. బొమ్మయ్యని వెన్నుపోటు పొడిచిన వీరుడు!"



**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1922**

* * *